నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 01 డిసెంబరు 2024 పేజీలు 8





# జిల్లాలో రూ.102.55 కోట్లు పంపిణీ

- జిల్లాలోని 2,40,330లు అందజేత
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



పింఛన్ అందజేస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,40,330మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.102.55కోట్లు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. శనివారం నగరంలోని జోహరాపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 1వతేదీ ఆదివారం కావడంలో ఒకేరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

మిగతా 2లో

# అభివృద్ధి ,సంక్షేమం సమానం చేస్తాం



మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

- రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్.ఎం.డి ఫరూక్
- జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా కలిసికట్టుగా పనిచేస్తాం
- బుగ్గ రామేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రులు ఎమ్మెల్యేలు,
- కోటి దీపోత్సవ వొత్తి వెలిగించి ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు
- కార్పొరేషన్ నూతన డైరెక్టర్లకు సన్మానం
- టిడిపి పార్టీ ఆధ్వర్యంలో కాల్వబుగ్గలో కార్తీక వనభోజనాలు
- హాజరైన పలువురు ప్రముఖులు
- అంతరిస్తున్న కళలను గుర్తు చేయడం సంతోషకరం



మాట్లాడుతున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని సమానం చేస్తామని మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎన్‌ఎండి ఫరూక్ అన్నారు. కార్తీక మాస వనభోజనాన్ని నంద్యాల జిల్లా టిడిపి పార్టీ ఆధ్వర్యంలో కాల్వబుగ్గలోని

ప్రాంగణంలో టీడీపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు,టిటిడి పాలక మండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు బీసీ.జనార్ధన్‌రెడ్డి,ఎన్ ఎండి ఫరూక్,

మిగతా 2లో



కార్తీక వనమహోత్సవానికి తరలివెళ్లుతున్న మంత్రులు,ఎమ్మెల్యేలు,టిడిపి నాయకులు,కార్యకర్తలు

## కామేశ్వరీ అమ్మవారికి
# లక్ష కుంకుమార్చన

- తెలుగుగంగలో బిల్వ పత్రాల నిమజ్జనం
- వైభవంగా శాంతి కళ్యాణం



మహానంది పుణ్యక్షేత్రంలో కలశ పూజ నిర్వహిస్తున్న దృశ్యం



మహాపూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం



తెలుగుగంగలో బిల్వాలకు నిమజ్జనం చేస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానందిపుణ్యక్షేత్రంలో కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకొని చివరి రోజున శ్రీ కామేశ్వరీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. శనివారం వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మ, ఆంజనేయ అవధానిల వేదమంత్రాలతో బిల్వార్చన ఉభయదాతలైన రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డా. గడ్డం రామకృష్ణారెడ్డి, విజయకుమారి దంపతులు, ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డిలచే లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని వేదోక్తంగా నిర్వహించారు. ముందుగా శుక్రవారం రోజు శ్రీ మహానందీశ్వర స్వామి వారికి నిర్వహించిన లక్ష బిల్వార్చన బిల్వ పత్రాలను తెలుగు గంగ ప్రధాన కాల్వలో నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మ వారి ఆలయంలో కుంకుమార్చన

మిగతా 2లో

# కుర్చీ తెచ్చిన మంట..

- కౌన్సిలర్ల నిరసన..
- పొడియం వద్ద బైఠాయింపు
- చైర్మెన్,వైస్ చైర్మెన్ మధ్య వాగ్వివాదం
- రసాభాసగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



కౌన్సిల్‌సమావేశంలో సభ్యుల మధ్య వాగ్వివాదం చేస్తున్న మున్సిపల్ చైర్మన్

## పెన్షన్ పండుగలో పాల్గొన్న మంత్రి బి.సి

ఖాజివాడలో పింఛన్‌ల పంపిణీ



ఫించన్‌లు అందజేస్తున్న మంత్రి బి.సి

## అవ్వా..ఇదిగో
# చంద్రబాబు పెన్షన్ ఇచ్చిండు

- ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వం
- ఇచ్చిన హామీలు చంద్రబాబు తూచా అమలు

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** అవ్వా... చంద్రబాబు పెన్షన్ ఒకరోజు ముందుగానే ఇచ్చాడని

మిగతా 6లో



వృద్ధురాలికి పెన్షన్‌ను అందజేస్తున్న మంత్రి ఎన్‌ఎండి ఫరూక్

## జిల్లాలో 95.49 శాతం
# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పూర్తి

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని

మిగతా 6లో



పెన్షన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ రాజకుమారి

## సాగునీటి సంఘాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించండి

8లో

సూర్య

ఆదివారం | 01 డిసెంబరు 2024

# అభివృద్ధి సంక్షేమం సమానం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)









ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి,బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గిత్త జయసూర్య, ఏపీ స్టేట్ సీడ్స్ డెవలప్మెంట్ చైర్మన్ మన్నెం సుబ్బారెడ్డి,ఏపీ స్టేట్ మైనారిటీస్‌ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, పలు కార్పొరేషన్ల చైర్మన్లు , టిడిపి నాయకులు మాండ్ర శివానందరెడ్డి,గౌరువెంకట్ రెడ్డి,లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మంత్రులు ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ డైరెక్టర్లు బుగ్గ రామేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేశారు, ఆలయ ఈఓ మద్దిలేటి, ప్రధాన అర్చకులు కళ్లే లక్ష్మీనారాయణ శర్మ, ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కోటి దీపోత్సవ వొత్తిని మంత్రులు ఎమ్మెల్యేలు ప్రముఖులు వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా నూతనంగా ఎన్నికైన కార్పొరేషన్ డైరెక్టర్లకు, టిటిడి పాలకమండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ కు మంత్రులు ఎమ్మెల్యేలు సన్మానం చేశారు.అనంతరం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రం బుగ్గరమేశ్వరస్వామి దగ్గర కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేయడం మనందరి అదృష్టం అని వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక టిడిపి నాయకులు కార్యకర్తలు ఏదో రూపంలో బాధపడ్డారని వీటన్నింటిని ప్రజలు గమనించి కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల్లో సీసీ రోడ్లు రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అదేవిధంగా రాయలసీమ ప్రాంతంలో ఓర్వకల్లును పారిశ్రామిక కేంద్రంగా గుర్తించి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులను మంజూరు చేయడం జరిగిందని అందరం సమిష్టి కృషితో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొస్తామని అన్నారు. విమానాశ్రయంతో పాటు 300 ఎకరాలు డ్రోన్ హబ్ కు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీటితో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రాంతం అధికారంలోకి వచ్చాక కర్నూలుకు హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని అందరూ కలిసి వనభోజనాలకు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసంలో నెల రోజులుగా భక్తి శ్రద్ధలతో ప్రతి ఒక్కరు పూజలు చేస్తున్నారని పవిత్రమైన ఈ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయంలో వన భోజనాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా భావించి రాష్ట్రాన్ని పరిగెత్తిస్తున్నారని ఒకరోజు ముందుగానే ఇంటి దగ్గరికి వచ్చి పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందని అదేవిధంగా ఓర్వకల్లు మండలంను చంద్రబాబు హయాంలో పరిశ్రమల హబ్ గా గుర్తించడం జరిగిందని ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసంలో పరమశివుడి అమ్మ వారి ఆశీస్సులు మనపై ఉండాలని ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు.దుర్మార్గున్ని ఇంటికి పంపి మీరు కోరుకున్న ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టారని కూటమి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రజలకు సేవ చేయడంలో కూటమి ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరుగుతుందని ప్రజల కోసం నిరంతరం పాటు పడే పార్టీ టిడిపి పార్టీ అని అన్నారు. నంద్యాల జిల్లా అధ్యక్షుడు టిటిడి పాలకమండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ తనకు టీటీడీ కమిటీ సభ్యుడుగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి కి లోకేష్ బాబుకు అందుకు సహకరించిన జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.గత ప్రభుత్వంలో దుర్మార్గానికి ఓర్వకల్లు మండలంలోగతప్రభుత్వంలో మెజార్టీ ఇచ్చి గెలిపించిన ప్రజలు వారు చేసిన దుర్మార్గాలు, దౌర్జన్యాలు కబ్జాలను ప్రజలు గమనించి మన కూటమి టీడీపీ ఎమ్మెల్యేచరితమ్మను అత్యధిక మెజార్టీతో ఓర్వకల్లు ప్రజలు గెలిపించడం జరిగిందని చంద్రబాబు నాయుడు పాలనలో ప్రతి నాయకుడు కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేస్తారని జిల్లాను అభివృద్ధి చేయడానికి అందరిసహాయ సహకారాలతో పని చేస్తామని అన్నారు.ముందుగా ప్రభుత్వ శారదా నృత్య సంగీత కళాశాల విద్యార్థులచే శివపార్వతుల కళ్యాణం కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు. అంతరించిపోతున్న మన కూచిపూడి కలకు జీవం పోయడం సంతోషకరమని విద్యార్థులను అభినందించి 50 వేల రూపాయల బహుమతిని బీసీ జనార్ధన్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొదుపుమహిళ ఐక్య సంఘం గౌరవ సలహాదారులు విజయభారతమ్మ,నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ,కెవి సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత సుబ్బారెడ్డి,టిడిపి నాయకులు గోవిందరెడ్డి,గుట్టపాడు మోహన్ రెడ్డి,పాలకొల్లు సుధాకర్ రెడ్డి, పుసులూరి ప్రభాకర్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా,నన్నూరు సర్కార్, పెద్ద స్వామి ,కె.వి మధు సుధాకర్,రామగోవిందు,కాకి దేవేంద్ర, కాటినేని నారాయణ, వివిధ నియోజకవర్గాలకు చెందిన నాయకులు మండల పరిధిలోనివివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు,ఎంపీటీసీలు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుర్చీ తెచ్చిన మంట..



కౌన్సిల్ పోడియం వద్ద బైఠాయించిన కౌన్సిలర్లు

**ఆదోని, మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం పోయాక మున్సిపల్ కౌన్సిల్ సభ రసాభాసగా జరిగింది. కౌన్సిలర్ల మధ్య హీటెక్కడం, మరొకరు నువ్వుకుంటూ, చల్లార్చడంతో అధికారులకు ఏమి చేయాలో తెలియని పరిస్థితి. జరుగుతున్న పరిణామాలు చూస్తున్న మహిళా కౌన్సిలర్లకు ఎందుకు వచ్చాం అబ్బా రాజకీయాల్లోకి అనే భావన రాష్ట్రంతోపాటు ఆదోనిలో కూడ వైసీపీ ఓడిపోవడంతో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సంఖ్యా బలం లేకున్నా తన రాజకీయ చతురతను చాటుతున్నాడు. ఆదోని మున్సిపాలిటీలో 42కౌన్సిలర్లకు కేవలం ఒక్క సీటు మాత్రమే టీడీపీ గెలుచుకొంది. కౌన్సిల్ ఏర్పడినప్పటి నుండి వైసీపీ ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లు కౌన్సిల్ సమావేశం అరగంటలో ముగిసిన సందర్భాలు కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి ఏకంగా కౌన్సిల్‌కు హాజరు కావడంతో మూడున్నర ఏళ్లు చల్లాగా ఉండే కౌన్సిల్ ప్యాన్‌కు వేడెక్కింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎమ్మెల్యేకు, ఎమ్మెల్సికి ప్రత్యేకంగా కూర్చీలు ఎందుకు వేశారని మున్సిపల్ ఛైర్మన్ శాంత కమీషనర్ కృష్ణను నిలదీసి పొడియం ముందు బైఠాయించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు కింద కూర్చోనే అజెండాపై చర్చ చేయడం విశేషం. కౌన్సిల్‌లో తన మార్క్ వేసేందుకు ఎమ్మెల్యే పావులు కలిసి వైసీపీ నుండి గెలుపొందిన కౌన్సిలర్లను బిజెపి కండువా కప్పి కౌన్సిల్‌లో బిజెపి వాయిస్ వినిపించాడు. ఇది జీర్ణించుకోలేని వైసీపీ కౌన్సిలర్లు ముఖ్యంగా మాస్ లీడర్లుగా గుర్తింపు పొందిన వైస్ ఛైర్మన్ నరసింహులు, బాలాజీ విద్యావంతుడుగా పేరొందిన సందీప్‌రెడ్డికి తోడు చలపతి, ఫయాజ్‌లు ఎమ్మెల్యే ప్రవేశపెట్టి కొత్త పనులకు చెక్‌పెడుతూ, వాయిదాలు వేస్తున్నారు. వైసీపీ, బిజెపి కౌన్సిలర్లు గళం ఎత్తి మాస్ లీడర్ నరసింహులు తనదైన శైలిలో మాటల తూటాలు పేల్చుతుంటే ప్రక్కనే ఉంటున్న సందీప్‌రెడ్డి స్తుతి మెత్తని మాటలతో జవాబులు ఇస్తుండగా, మరోకౌన్సిలర్ బాలాజీ చమత్కారంతో సభనే నవ్విస్తూ, ఘాటైన మాటలు విసురుతున్నారు. పాపం ఛైర్మన్‌కు ఎవరికి సమాధానం చెప్పాలో అర్థం కాక అజెండా చదవండంటూ, ముందుకు సాగుతోంది. ఏది ఏమైనా ఆదోని కౌన్సిల్‌లో పెట్టే అజెండా అంశాలు చూస్తే ఆదోని అభివృద్ధి ఎక్కడికో వెళ్ళాలికాని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని ప్రజలు మాట్లాడుకోవడం విశేషం. మున్సిపాలిటీ కాంప్లెక్స్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అడ్వాన్స్ తీసుకున్న వారికి షాపులు ఇవ్వాలని, లేనిపక్షంలో చెల్లించిన సొమ్ముకు వడ్డీతో చెల్లించాలని బాధితులు కౌన్సిల్‌కు వచ్చి అధికారులతో వాగ్వివాదం చేశారు. శనివారం జరిగిన కౌన్సిల్‌లో మొత్తం 70అంశాలు చేర్చగా కొన్నింటిని వాయిదా వేశారు. పాఠశాలలో పని చేసి స్వీపర్లకు రూ.4వేలు బదులు రూ.10వేలు ఇచ్చేటట్లు చూడాలని వైస్ ఛైర్మన్ నరసింహులు అధికారులకు సూచించారు. కౌన్సిల్‌లో అజెండా చదువుతుంటే కౌన్సిలర్లు కేటాయించిన సీట్లలో కాకుండా కలియ తిరుగుతూ, కనబడడం విశేషం. అజెండా అంశం మధ్యలో అధికారులకు స్వీట్లు పంచి సబ్జెక్టును డైవర్ట్ చేసేందుకు ప్రయత్నించారా అనేలా కనబడింది.

## సాయిబాబా ఆలయ నిర్మాణానికి రూ.2లక్షల విరాళం

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** బనగానపల్లెకు చెందిన చెన్నారెడ్డిగారి నాగిరెడ్డి డోన్ పట్టణ సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్నటువంటి సాయిబాబా ఆలయ నిర్మాణం కొరకు రూ.2లక్షలను ఏపి స్టేట్ సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు విరాళాన్ని శనివారం బనగానపల్లె పట్టణం నందు అందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చాటకొండ శ్రీనివాసులు, ఆలా మల్లికార్జునరెడ్డి, కందుకూరు పార్థు, కొండా సురేష్, షేక్షావలిచౌదరిలు పాల్గొన్నారు. అనంతరం దాత చెన్నారెడ్డిగారి నాగిరెడ్డిని శాలువాతో సత్కరించారు.

## కామేశ్వరీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన

(మొదటి పేజీ తరువాయి)



కలశ ప్రదక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

క్రతువులను నిర్వహించారు. మహాపూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. కలశ ఉద్వాసన పలికి కలశ జలాలను ఉత్సవంగా తీసుకొని వచ్చి శ్రీ కామేశ్వర సమేత మహానందీశ్వర స్వామి వార్లకు సమర్పించారు.

**శాంతి కళ్యాణం :** మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం పురస్కరించుకొని చివరి రోజున లోక కళ్యాణార్థమై శాంతి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయంలోని అభిషేక మండపంలో శాంతి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. నేటి ఉభయదాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఓ మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రూ.102.55కోట్లు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. సామాజిక భద్రత పింఛన్ల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పెన్షన్ తీసుకుంటున్న కుటుంబ యజమాని మరణిస్తే వెంటనే అతని భార్యకు వితంతు పింఛన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మొదటి, రెండు నెలల్లో పెన్షన్ తీసుకకోకపోయినా మూడో నెలలో తీసుకోవచ్చన్నారు. వరుసగా మూడు నెలలు పెన్షన్ తీసుకోకపోతే ఆ పెన్షన్ రద్దు అవుతుందన్నారు. అనంతరం నగరలలోని జొహరాపురంలోని కెసీ కెనాల్ ప్రాంతం, డంప్‌యార్డును పరిశీలించారు. కేసీ కెనాల్‌లో పొరపాటున జారీ పడకుండా కంచెలు వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీవో సందీప్‌కుమార్, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు, డీఆర్‌డీఏ పీడీ నాగశివలీల పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రోజాపై ఫిర్యాదు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** మాజీ పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె. రోజాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రాయలసీమ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు అనంతరత్నం మాదిగ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని త్రీటౌన్ పోలీసుస్టేషన్‌లో సీఐ శేషయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరంలో ప్రభుత్వ ఉద్యోగితో రోజా చెప్పులు మోయించారని, దీంతో దళితుల మనోభావాలు, ఆత్మగౌరవం దెబ్బతినిందన్నారు. కావునా మంత్రిపై 24గంటల్లో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళితులంతా ఏకమై రోడ్లపైకి వస్తామని హెచ్చరించారు. ఇందుకు త్రీటౌన్ శేషయ్య స్పందిస్తూ ఉన్నతాధికారులతో మాట్లాడి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకంటి రాజు, మాసూమ్, రవి పాల్గొన్నారు.


ఫిర్యాదు చేస్తున్న నాయకులు

### మార్చిలోపు గృహ నిర్మాణాలు

# పూర్తి చేయాలి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ప్రజలకు మంజూరైన గృహ నిర్మాణాలను మార్చిలోపు పూర్తి చేయాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ ఎస్ ఈ విజయవాడ జయరామ ఆచారి అన్నారు. శనివారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలోని హౌసింగ్ లేఅవుట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులకు మంజూరైన గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అదేవిధంగా నూతన గృహాల కొరకు అప్లై చేసుకోవాలని ప్రభుత్వం గృహాలను మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ కృష్ణమూర్తి,ఏఈ రామయ్య, వర్క్ ఇన్స్పెక్టర్లు, రామ్ నాయక్, సతేన్న,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మునిస్వామి,అర్చన,రాము,, పంచాయతీ కార్యదర్శి,టిడిపి నాయకులు తలారి విజయ్యుడు శంషుద్దీన్, సర్కార్,ఖాజా,బాషా, ఇంద్ర,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉలిందకొండలో ఎంపీడీవో పర్యటన

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామంలో శనివారం ఎంపీడీవో జివిఎస్.రెడ్డి పర్యటించారు. మొదటగా గ్రామంలో నిర్వహిస్తున్న సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అనంతరం ఎస్సీ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌ను పరిశీలించారు. విద్యార్థినిలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పల్లెపండుగలో మంజూరైన రోడ్డునిర్మాణాన్ని తనిఖీ చేశారు. పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎంపీడీవో వెంట ఈవోఆర్డీ నగేష్, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.


పింఛన్లు అందజేస్తున్న దృశ్యం

# సాగునీటి సంఘాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించండి

### – డిసెంబర్ 8న ఎన్నికలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సాగునీటి సంఘాల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాలులో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణపై ఓరియేంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, డీఆర్వో రామునాయక్, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ సుబ్బరాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సన్నద్ధం కావాలన్నారు. డిసెంబర్ 5వ తేదీన సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రకటన వెలువడుతుందన్నారు డిసెంబర్ 8న ఎన్నికలు ప్రక్రియ ఉంటుందన్నారు. కేసీ కాల్వ కింద 52, ఎస్ఆర్‌బీసీ కింద 50, తెలుగుగంగ కింద 47, శివభాష్యంప్రాజెక్టు కింద 7, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల కింద 104, మైలవరం కింద 1 వె రసి మొత్తం 261 నీటి వినియోదారుల సంఘాల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించిన ఓటర్ల జాబితా సంబంధిత తహశీల్దార్ల నుంచి తీసుకోవాలన్నారు. ఓటింగ్ నిర్వహించే ప్రదేశాన్ని రైతులకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు నామినేషన్ల ప్రక్రియ, ప్రాదేశిక సభ్యులు, అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎన్నికలు ప్రక్రియ కూడ అదే రోజు జరుగుతుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించాలన్నారు. 5లక్షల ఎకరాలకు పైగా ఇరిగేషన ల్యాండ్ ఉందని నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు బాధ్యత గల అధికారులను నియమించాలన్నారు. ఎన్నికలలో నామినేషన్ వేసిన వ్యక్తిని ఎన్నుకోవడానికి రైతులు చేతులెత్తి తమ ఆమోదాన్ని తెలపాలన్నారు. 11వ తేదీన డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 14న ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలకు పశుగ్రాసం అందించిన మిట్టపల్లె గ్రామ సర్పంచ్

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ ఆధ్వర్యంలో గోశాలకు పసుగ్రాశాన్ని మిట్టపల్లె గ్రామ సర్పంచ్ తులసి రెడ్డి అందజేశారు. గోశాలకు పసుగ్రాసం అందించిన తులసి రెడ్డికి బి.సి ఇందిరమ్మ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. బనగానపల్లె పట్టణంలో నా బనగానపల్లె నా ఆరోగ్యం అనే కార్యక్రమంలో బి.సి ఇందిరమ్మ ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తూ పట్టణంలో గోవుల వల్ల ప్రజలు పడే ఇబ్బందులు మరియు వాటి సంరక్షణలను దృష్టిలో ఉంచుకొని గోవులన్నింటిని గోశాలకు తరలించడం జరిగింది. ఆ గోవులకు పసుగ్రాసాన్ని అందిస్తారని హామి ఇవ్వడం జరిగింది. ఆమె చేస్తున్న ఈ కార్యక్రమాన్ని చూసి తులసి రెడ్డి 8 ఎకరాల వరిగడ్డిని గోశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు శీనయ్య, బొబ్బల మదన గోపాల్ రెడ్డి, టీచర్ నాగరాజు, పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గృహశాలకు పసుగ్రాసం అందజేస్తున్న దృశ్యం

# క్రైమ్ స్పాట్

## అదుపు తప్పిన బైక్ .. వ్యక్తి మృతి

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు మండలంలోని హొత్తి బెలగల్ గ్రామానికి చెందిన సద్దాం హుస్సేన్ గత నాలుగు రోజుల క్రితం బైక్ పై వెళ్తూ అదుపుతప్పి ముళ్ల కంచెలో పడి స్పృహ తప్పిపోయారు. కుటుంబ సభ్యులు వారిని బళ్లారి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం కొలుకోలేక మృతి చెందారు. ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామన్నారు.


మృతి చెందిన సద్దాం హుస్సేన్ (పాత చిత్రం)

## బస్సు కింద పడి క్లీనర్ మృతి

**కోయిలకుంట్ల , మేజర్‌న్యూస్ :** కోయిలకుంట్ల ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో ఆర్టీసీ కింద ఆర్టీసీ బస్సు క్లీనర్ మృతి చెందిన సంఘటన జరిగింది పట్టణంలోని రంగరాజుపేటకు చెందిన చిన్న వెంకట రమణారావు (45) ఎయిర్ విత్ బస్సులో క్లీనర్ గా పని చేస్తున్నాడు విరినిర్వాణలో భాగంగా డ్రైవర్ అశోక్ పిలిపించి బస్సు ఎయిర్పోర్ట్ లు చెప్పి గ్యారేజ్ కి వెళ్లారు డ్రైవర్ సూచనలు మేరకు వెంకట రమణారావు బస్సు కింద దూరి బోల్టాలు సరి చేస్తున్న సమయంలో డ్రైవరు బస్సును ముందుకు సాగించాడు ఈ ప్రమాదంలో క్లీనర్ క్లీనర్ తలపై బస్సు వెనుకటయ్యరు ఎక్కడంతో క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు మృతుని భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి

### దహన సంస్కారాలకు వెళ్తూ

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యూసుఫ్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని వేముగోడు గ్రామం సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్యాలకుర్తి కి చెందిన యూసుఫ్ (52) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు అందించిన సమాచారం మేరకు ప్యాలకుర్తి గ్రామానికి చెందిన యూనుష్ శనివారం తన సమీపం బందువులు ఎమ్మిగనూరు పట్టణం నందు మృతి చెందారు. విషయం తెలుస కొని దహనసంస్కారాలకు తన ఉదయం తన ద్విచక్రవామనంలో ప్యాలకుర్తి నుంచి ఎమ్మిగనూరు కు బయలు దేరాడు. గోనెగండ్ల మండలంలోని వేముగోడు గ్రామం శివార్ల దగ్గరకు రాగానే తన ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద పడింది. దీంతో యూసుఫ్ రోడ్డు పై పడ్డాడు. తలకు చేతులకు తీవ్రగాయాలయ్యాయి. రక్త స్రావం జరిగింది. విషయం తెలుసుకున్న చుట్టపక్కల పొలం వారు అక్కడి కి వచ్చేలోపు కొలుకోలేక అక్కడి కక్కడే మృతి చెందాడు. గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గోనెగండ్ల పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్టు సీఐ గంగాధర్ తెలిపారు.

## వృక్ష శాస్త్రవేత్త నిపుణుడు బోస్‌కు నివాళులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల ఆవరణంలో విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ వృక్షశాస్త్రవేత్త జెసి బోస్ జన్మదినం సందర్భంగా ఆయనను స్మరించుకుని కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ మొక్కలకు ప్రాణం ఉంటుందని నిరూపించి ప్రపంచాన్ని ఆశ్చర్యంతో ముంచెత్తిన గొప్ప శాస్త్రవేత్త దేశ ప్రతిష్టను చేసిన గొప్ప వ్యక్తిగా భారతదేశం ఆయనను చూసి గర్విస్తుందన్నారు. బోటని డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి మోహన్ బోస్ పరిశోధనతో వృక్షశాస్త్రంలో వచ్చిన మార్పులు చక్కగా వివరించారు. ఆండ్రూస్ మాట్లాడుతూ వృక్షాలు, మొక్కలు ప్రాణం కలిగి ఉన్నాయని కనుగొనడానికి నిరూపించే క్రిస్కోగ్రాఫ్ అనే పరికరాన్ని బోస్ రూపొందించారన్నారు. ఈకార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగ అధిపతులు సత్యనారాయణ, కామర్స్ అధ్యాపకులు మహేశ్వరగుప్త తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టి వేత – వ్యక్తి అరెస్టు

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాచాపురం గ్రామంలో అక్రఎమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకొంది. మాధవరం ఎస్.ఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాచాపురం గ్రామానికి చెందిన రాఘవేంద్ర అనే వ్యక్తి కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం రావడంతో ఆయనపై దాడులు నిర్వహించి 186 కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతనిపై కేసునమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు.



కర్ణాటక మద్యంతో పోలీసులు

పార్టీలతో సంబంధం లేకుండా

# నియోజకవర్గ అభివృద్ధి : ఎమ్మెల్యే

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సర్వాయిపల్లె గ్రామంలో శనివారం ఆవుల శంకర్ రెడ్డికి చెందిన గోకులం షెడ్డును ప్రారంభించారు. గ్రామంలో పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో కూడా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే 30 రూపాయల నుండి 4వేల రూపాయల వరకు ఫించన్ పెంచి రాష్ట్ర ప్రజల అవసరాల కోసం 1వ తేదీకి ముందే 30వ తేదీనే ఫించన్ పంపిణీ చేసిన రాష్ట్రం ఏదైనా ఉందంటే మన టీడీపీ ప్రభుత్వమేనన్నారు. గత ఐదు సంవత్సరాలు వైసీపీ ప్రభుత్వం ఫించన్ 1000 రూపాయలు పెంచడానికి నానా తిప్పలు పడ్డారన్నారు. చంద్రబాబు మాట ఇచ్చిన ప్రజకారం గెలిచినప్పటి నుండి 4000వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సి.ఎంకు రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెల్పుతున్నా



గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మన్నారు. గతంలో పని చేసిన మాజీ సి.ఎం జగన్ మోహన్ రెడ్డి వారి ఎమ్మెల్యేలు అవినీతి పరులు, చేతకాని ఎమ్మెల్యేలుగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతామన్నారు. మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో లిఫ్టు ఇరిగేషన్ కావాలని రైతులు అడిగారని ఇందు కోసం 3కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు తెలిపారన్నారు. కలెక్టర్ , జిల్లా ఇంచార్జి మంత్రితో మాట్లాడి ఈ పని త్వరగా ప్రారంభిస్తామన్నారు. నిరుద్యోగ యువత కోసం జాబ్‌మేళా ఏర్పాటు చేసి వారం రోజుల క్రితం 65మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించామన్నారు. కార్యక్రమంలో తేదేపా మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కూడాల నారాయణ రెడ్డి, రమేష్ బాబు రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడివో ఉమామహేశ్వరరావు, ఎపిఒ రవిప్రకాష్ , ఎస్.ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సవదత్తి యల్లమ్మదేవి దేవాలయంలో

## కార్తీక దీపోత్సవం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుందలో కొలువైన ఆరాధ్యదైవం శ్రీ సవదత్తి యల్లమ్మ దేవి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా దీపోత్సవ కార్యక్రమం భక్తులు ఘనంగా నిర్వహించారు. దేవికి, తుళసిమాతకు ప్రత్యేకంగా పూజలు చేశారు. దేవాలయంలో అలమరచిన దీపాలను ఓం నమః శివాయ అంటు నినాదాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో భక్త మహిళలు దీపాలను వెలిగించారు.దేవికి దీపాలతో మహిళలు ఆరతి పట్టారు.ప్రతి ఏటా మాదిరిగానే ఈ సారీ కూడా దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.వచ్చిన భక్తులకు ప్రసాదాలను అందించారు.



దీపాలను వెలిగిస్తున్న భక్త మహిళలు

## పేదల అభివృద్ధే కూటమి లక్ష్యం

### - టీడీపీ ఇంఛార్జీ రాఘవేంద్రరెడ్డి



పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ ఇంఛార్జీ, కూటమి నాయకులు

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్:** పేదలకు సంక్షేమ పథకాలను అందించి అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. శనివారం మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో జనసేన పార్టీ ఇంచార్జీ లక్ష్మన్న, బిజెపి ఇంచార్జీ విష్ణుతో కలిసి ఆయన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామాల్లోనెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఎన్నికష్టాలు ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు ఎవరికి ఇబ్బందులు కలుగకుండా ఒకరోజు ముందే పంపిణీ చేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, మాలపల్లె వెంకటేష్, పోలి వీరేష్, పోలి శివ, నరసింహులు, తలారి హనుమంతు, హుసేని, వెంకటేష్, ఈరన్న, బాలరాజు, జనసేన నాయకులు ఏసేపు, చిదానంద, నాగన్న, చాకలి శివ, వెంకట్రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేస్తాం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** టీడీపీ ప్రభుత్వంలో గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డి.రామాంజనేయులు అన్నారు. శనివారం కల్లూరు మండల పరిధిలోని కె.మార్కాపురం గ్రామంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పింఛన్ అందజేస్తున్న డి.రామాంజనేయులు

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న కమిషనర్



పింఛన్లు అందజేస్తున్న కమిషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలో శనివారం నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నగర పాలక సంస్థకమిషనర్ ఎస్.రవీంద్రబాబు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అనంతరం స్థానికులను అడిగి సమస్యను తెలుసుకున్నారు. తాగునీరు వాసన వస్తుందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

# ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

- దేశ చరిత్రలోనే సంచలనం
- పేదలకు భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి ధ్యేయం
- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జయసూర్య



లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడు బంగ్లా మండల కేంద్రంలో మండల అభివృద్ధి అధికారి గోపికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఏ రాష్ట్రంలో లేని రీతిగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు అందజేసి దేశ చరిత్రలోనే సంచలనం సృష్టించిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. డిసెంబర్ 1న పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ లబ్ధిదారులను దృష్టిలో ఉంచుకొని వారు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో ఒకరోజు ముందుగానే పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీకి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. నాడు మాట ఇచ్చి నిరుపేదల కోసం బడుగు, బలహీన వర్గాలకు భరోసాగా ఎన్నికల ముందుకు ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు, పూర్తిగా నడవలేని వారికి రూ. 15000 ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అందజేసిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీకి ఎన్‌డిఏ కూటమికి దక్కుతుందని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంఎన్‌వి రాజు, తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, క్లస్టర్ ఇన్‌చార్జి గిరీశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, జంగాల పెద్దన్న, సుధాకర్, రవికుమార్ యాదవ్, సుబ్బన్న, శ్రీనివాసులు నాయుడు, కృష్ణారెడ్డి, రవికాంత్, రాముడు, రమణారెడ్డి, ఎంఆర్‌పిఎస్ నాయకులు అడ్డాకుల ప్రసాద్, మోహన్‌రావు, దిలిఫ్, ఎంపీటీసీ కృపాకర్, పెద్ద మల్లయ్య, ఆయా శాఖలఅధికారులు పావనీ, నాగేంద్ర, గౌరీ బాయి, గాంధీ, పంచాయతీ కార్యదర్శి తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రగతి ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలి




మంత్రి ఫరూక్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధానకార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని కోరుతూ ఏపీజీబీ బ్యాంక్ ఉద్యోగ సంఘం ప్రాంతీయ కార్యదర్శి సుజిత్, శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో న్యాయశాఖ మంత్రి మహమ్మద్ ఫరూక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంక్ అన్న నినాదంతో నాలుగు గ్రామీణ బ్యాంకులను కలిపి ఒకే గ్రామీణ బ్యాంకుగా చేసే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నారు. చైతన్య గ్రామీణ బ్యాంకు, ఏపీ వికాస్ గ్రామీణ బ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులను కలిపి ఒకే బ్యాంకుగా చేస్తున్నందున ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే ఉంచాలని కోరారు. ఈమేరకు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లాలని కోరారు. ఏపీజీబీలో మిగతా మూడు గ్రామీణ బ్యాంక్‌లను విలీనం చేస్తున్నందున ప్రధాన కార్యాలయం ప్రస్తుతం క డపలో అన్ని అధునాతన వసతులతో గత 18 సంవత్సరాలుగా కొనసాగుతున్నందున దానినే కొనసాగించాలన్నారు. ప్రసుత్తం ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.

# ఏకకాలంలో మూడు శస్త్ర చికిత్సలు

- సంక్లిష్ట స్థితిలో ఉన్న రోగికి ప్రాణదానం
- కర్నూలు కిమ్స్ వైద్యుడు డాక్టర్ జానకిరామ్ ఘనత




వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ జానకిరామ్

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** అత్యంత సంక్లిష్ట పరిస్థితిలో ఉన్న ఓ రోగికి ఏకకాలంలో మూడు రకాల శస్త్రచికిత్సలు చేసి అతడి ప్రాణాలను కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు కాపాడారు. హైదరబాద్‌లోని పెద్ద పెద్ద ఆసుపత్రులకు వెళ్లినా నయం కాదని అతని సమస్యను కర్నూలు లాంటి చిన్న కేంద్రంలోని ఓ ఆసుపత్రిలో నయమైందని కుటుంబ సభ్యులు కూడా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను కర్నూలు కిమ్స్ ఆసుపత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాజిస్ట్, జీఐ ఆంకాలజిస్ట్ అడ్వాన్స్‌డ్ లాప్రోస్కోపిక్, హెచ్‌పీజీ సర్జరీ బేరియాట్రిక్ సర్జరీ నిపుణుడు డాక్టర్ ఎస్.జె.జానకిరామ్ తెలిపారు. తాడిపత్రికి చెందిన రైతు చంద్రమోహన్ గతంలో తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ వేర్వేరు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నా తగ్గలేదు. దీంతో కిమ్స్ ఆసుపత్రికి వచ్చారు. అతనికి సిటీస్కాన్, కొలనోస్కోపీ లాంటి పరీక్ష చేసి అసలు సమస్యను గుర్తించారు. గాల్‌బ్లాడర్‌లో రాయి ఇబ్బంది పెడుతుంటం, పేగు ఒకచోట బాగా పాడైపోయి సన్నబడిపోవడం, అప్పటికే ఒక చోట బయటపెట్టి ఉంచడం లాంటి సమస్యలున్నాయి. అతడికి అల్బుమిన్ స్థాయి కేవలం 1.9మాత్రమే ఉంది. దీంతో ఎంత ఆహారం తినగలిగితే తినాలని చెప్పాం. దీంతో అతడి అల్బుమిన్ 2.8వరకు చేరింఆది. దీంతో అతనికి ఒకేసారి మూడు రకాల శస్త్రచికిత్సలు నిర్వహించం. దీంతో అతని ఆరోగ్య పరిస్థితి మెరుగుపడింది. ఆహారం కూడా సాధారణంగా తీసుకుంటున్నాడు.

## శ్రీ కామేశ్వరీ అమ్మవారికి బంగారు హారం బహూకరణ

మహానంది , మేజర్‌న్యూస్ : మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారికి బంగారు హారాన్ని బహూకరించారు. శనివారం శ్రీశైలం దేవస్థానం వేదపండితులు ఛందారి జ్యోతి స్వరూప్, భావన కృష్ణ చైతన్య దంపతులు, మహానంది దేవస్థానం వేదపండితులు నాగేశ్వర శర్మ, శ్యామల దంపతులు, శాంతా రాంభట్, తారా భట్ దంపతులు సుమారు రూ.3.50 లక్షల విలువ చేసే 41 గ్రాముల బంగారు కంఠాభరణాన్ని ఈవో శ్రీనివాసరెడ్డికి అందజేశారు. ఆభరణానికి సంప్రోక్షణ నిర్వహించి అమ్మవారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ మధు పాల్గొన్నారు.



ఈవోకు బంగారు ఆభరణాన్ని అందజేస్తున్న దృశ్యం

## చిప్పగిరి మండలంలో పెన్షన్‌ల పంపిణీ



పెన్షన్ అందిస్తున్న వీరభద్ర గౌడ్

చిప్పగిరి, మేజర్‌న్యూస్: చిప్పగిరి మండలంలోని కుందనగుర్తి గ్రామంలో సర్పంచ్ కొండా పురుషోత్తం ఆధ్వర్యంలో టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ వితంతులకు, వృద్ధులకు ఎంపిడిఓ అల్లా బకాష్ తో కలిసి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగానే పంపిణీ చేస్తున్నారని ఒకటో తేదీ సెలవు కారణంగా ఒక్క రోజు ముందుగానే పెన్షన్ లను అవ్వ,తాతలకు అందిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రజలు గుర్తించి కేవలం పెన్షన్ లను అందించడానికి వైసీపీ కార్యకర్తలకు నెలకు 5 వేలు ఇచ్చేవారని కానీ సచివాలయ ఉద్యోగులచే పెన్షన్ లను పంచి ప్రజలకు భద్రత కల్పించారన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి రజని,తిమ్మయ్య,గౌడ్,ఆంజనేయులు పాల్గొన్నారు.

## పెన్షన్‌దారులకు ఒకరోజు ముందే పెన్షన్ల పంపిణీ

ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒకరోజు ముందుగానే పెన్షన్ దారులకు పంపిణీ చేశారు. ఒకటవ తేదీ ఆదివారం కావడంతో నవంబర్ 30వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుండి మండల అధికార యంత్రాంగం సచివాలయ సిబ్బందితో పాటు పంచాయతీలోని పంచాయతీ సర్పంచులు టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. హుస్సేనాపురం గ్రామంలో టిటిడి పాలక మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పెన్షన్ దారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఒకరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మండల వ్యాప్తంగా 95% పైగాపెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.





## హామీలను తప్పక నెరవేరుస్తాం: ఎమ్మెల్యే గౌరు

కల్లూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. కల్లూరు అర్బన్ పరిధిలోని 21వవార్డులో శనివారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, వార్డు నాయకులు రాఘవేంద్రరెడ్డి, కట్ట వెంకటరెడ్డి, పల్లె రఘునాథ్‌రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిప్రభాకర్‌యాదవ్, విశ్వనాథ్, లక్ష్మణ్, బాబురాజు, జగదీష్, వెంకటేష్, గంగాధర్‌గౌడ్, భరత్‌నాయక్, శేఖర్, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



: పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ:** పాణ్యం మండలానికి చెందిన ఎర్రం నానగ్నకు శనివారం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి తన కార్యాలయంలో సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా విడుదలైన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## బి.సి.జె.ఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

బనగానపల్లె, మేజర్‌న్యూస్ : బి.సి.జె.ఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మిక భీమా పథకం కింద బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన హైదర్ షేక్ టైలర్ ఖలీల్ బాష కుటుంబానికి 20వేల రూపాలయ ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. షేక్ ఖలీల్ బాష ప్రమాదంలో కుడికాలుకు ఫ్యాక్చర్ కావడంతో ఆ కుటుంబానికి వైద్య సహాయం నిమిత్తం రూ. 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.





ఆర్థిక సహాయం అందజేస్తున్న మంత్రి బి.సి

# టీచర్స్ మీటింగ్ డేను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించాలి

కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: డిసెంబర్ 7వతేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ డేను ఉత్సాహభరితమైన వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ డే, అపార్‌కార్డు జనరేషన్ పురోగతిపై సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతూ ఈ మీటింగ్ విద్యార్థుల వికాసానికి, విద్యాప్రమాణాల మెరుగుదలకు తోడ్పడుతుందన్నారు. మీటింగ్‌కు స్కూల్‌లోనే ఆహ్వాన పత్రికలను రూపొందించి విద్యార్థుల తల్లిదండ్రులను, ప్రజాప్రతినిధులను ఆహ్వానించారు. పూర్వపు విద్యార్థులను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించాలన్నారు. అపార్‌కార్డుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అవసరం ఉన్న చోట ఆధార్ సెంటర్లను పెంచాలన్నారు. టెలి కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ బి.నవ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒకరోజు ముందుగానే పంపిణీ చేశారు. కర్నూలు రూరల్ మండల పరిధిలోని వెంకాయపల్లె, నందనపల్లి గ్రామాల్లో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడంతో పింఛన్‌దారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీడీవో రఘునాథ్, ఆయా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో మాట్లాడుతున్న వీసీ

## ఫుట్‌బాల్ క్యాంపును సందర్శించిన వీసీ

కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్: నగరంలోని క్లస్టర్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఫుట్‌బాల్ కోచింగ్ క్యాంపును క్లస్టర్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డివిఆర్.సాయిగోపాల్ సందర్శించారు. క్యాంపులో శిక్షణ పొందిన క్రీడాకారులు సౌత్‌జోన్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ కట్టా వెంకటేశ్వర్లు, పర్విన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరాశాంతి, పీడీ శ్రీనివాసరెడ్డి, కోచ్ బ్రహ్మకుమార్ పాల్గొన్నారు.

# ఒక్కరోజు ముందే రాష్ట్రంలో పెన్షన్‌ల పండుగ

### చంద్రబాబు హయాంలోనే రాష్ట్రం సుభిక్షం : వైకుంఠం జ్యోతి



వృద్ధులకు పెన్షన్ అందిస్తున్న వైకుంఠం జ్యోతి

ఆలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఒక్క రోజు ముందుగానే పండుగ వచ్చిందని ఒకటో తేదీ అందించాల్సిన పెన్షన్ సెలవు కారణంగా ముందుగానే రాష్ట్రంలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విధంగా ఎటువంటి వాలంటీర్ల తో పనిలేకుండా అందించారని ఆలూరు టీడీపీ మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి తెలిపారు. శనివారం ఆలూరు పట్టణంలో ఉరుకుందు ఈరన్న కొట్టాల, మెయిన్ బజార్ తదితర కాలనీలలో ఉదయం 6గంటలకే అధికారులతో కలిసి పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ అందించాలంటే వాలంటీర్లు కావాలని వారు లేకుంటే పెన్షన్ అందించలేము అనుకున్నా వైసీపీ నాయకులకు దిమ్మ తిరిగేలా గత ఐదు నెలలుగా పెన్షన్ అందిస్తున్నారని అన్నారు.ఇప్పటికయినా ప్రజాధనం వృధా కాకుండా బాబు రాష్ట్ర అభివృద్ధి కోసం వృథా ఖర్చులు తగ్గించారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణాదేవి, టీడీపీ జిల్లా నాయకులు బెంగుళూర్ కిషోర్, రహమాన్, గోవిందు, నాగరాజు,ఆనంద్,లింగన్న లు పాల్గొన్నారు.

# పల్లెసీమలో సాగునీటి సంఘాల ఎన్నికల వేడి

- సాగునీటి సంఘం అధ్యక్షుడి రేసులో అనంతసేనరెడ్డి
- ఎన్నికలు జరిగేనా..? ఏకగ్రీవమా..?
- అధ్యక్ష ఎన్నికపై వాడివేడి చర్చలు

కోసిగి మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి సంఘాల ఎన్నికలను అమలుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలను అమలుచేయచేయడంలో భాగంగా పల్లెసీమల్లో సాగునీటి సంఘాల ఎన్నికలవేడి మొదలైంది. గతవారమే ఈ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంచేసి మళ్లీ వాయిదా వేయడంతో మళ్లీ డిసెంబర్ నెలలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం పావులు కదుపుతుంది. దీనిలో భాగంగా కోసిగిలో సాగునీటి సంఘాల అధ్యక్షుడి ఎన్నికపై వాడివేడిగా తెలుగుతమ్ముళ్ళమధ్య చర్చ జరుగుతోంది. ఈ చర్చలో జంపాపురం గ్రామానికి చెందిన అనంతసేనరెడ్డి అధ్యక్షుడి రేసులో ఉండవచ్చని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. గత వైకాపా పాలనలో అన్నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఇప్పుడు తెలుగుదేశంపార్టీ పరిపాలనలోకి రావడంతో అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సర్వం సిద్ధంచేసుకున్నట్లు తెలుస్తుంది. గతంలో కాంగ్రెస్‌పార్టీ పరిపాలనలో జంపాపురం గ్రామ సర్పంచ్‌గా అనంత్‌సేనరెడ్డి భార్య కొనసాగడం జరిగింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్య అనుచరుడుగా కొనసాగుతూ ఆయనవెంటే ఉన్నారు. దీనితో కోట్ల ఆశీస్సులు తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆశీస్సులు కూడా ఉండడంతో అనంతసేనరెడ్డినే సాగునీటిసంఘం అధ్యక్షుడుగా ఎన్నికయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలాగే ఈ ప్రభుత్వం కూడా ఎన్నికలు జరుగకుండా ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు తెలుగుదేశం నాయకులు పట్టు బిగిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సాగునీటిసంఘం ఎన్నికలు జరుగుతాయో.. లేక ఏకగ్రీవంగా ఎన్నికవుతారో.. వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. కోసిగి మండలంలో కామన్‌దొడ్డి, జంపాపురం, సాతనూరు సెక్షన్‌లకు సంబంధించి అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరుగుతుంది. డిసెంబర్ నెలలో నోటిఫికేషన్ విడుదల కాబోతుంది.



అనంతసేనరెడ్డి

## గ్రామాల్లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం పై అవగాహన



ఎస్సి, ఎస్టీ నిరోధక చట్టంపై అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్

**సి.బెలగల్ ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామములో శనివారం సర్పంచ్ ఇమ్మానూయెల్ ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి. ఎస్ఐ. తిమ్మారెడ్డిలు ముఖ్యులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో ఎస్సి,ఎస్టి షెడ్యూలు కులాల, షెడ్యూల్ తెగల ప్రజలు ఎస్సీ,ఎస్టీ, అట్రాసిటీ నిరోధక చట్టంపై అవగాహన కలిగి వుండాలని సూచించారు. సమాజంలో అట్టడుగు షెడ్యూల్ కులాలు, తెగల కోసం ఎస్సి,ఎస్టీ, అట్రాసిటీ నిరోధక చట్టం 1989లో భారత పార్లమెంటులో రూపొందించబడిందని, ఎస్సి, ఎస్టీలపై అఘాయిత్యాలు,దేషపూరిత నేరాలను నిరోధించడానికి రూపొందించిన చట్టమే ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అని తహశీల్దార్ తెలిపారు. గ్రామాలలో ఎస్సి,ఎస్టీ లను కులం పేరుతో దూషించిన, వారిపై నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎస్సి,ఎస్టీ, అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేస్తామని ఎస్ఐ. తిమ్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డి.టి. పురుషోత్తముడు, విఆర్ఓలు, ఎంపిటిసి, పోలీసు సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను మండల ఎంపీడీవో తనిఖీ



**పాములపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని రుద్రవరం ఎర్ర గూడూరు గ్రామ సచివాలయాలను మండల ఎంపీడీవో చంద్రశేఖర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనసిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. అనంతరం గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాలను పరిశీలించారు ఎన్ పి సి ఐ అకౌంట్, జియో ట్యాగ్గింగ్.సర్వేలు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. సచివాలయంలో అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించాలన్నారు.ఈకార్యక్రమంలో ఆయాగ్రామాలసచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలపై విచారణ



**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని లింగాల ఇస్కాల వేంపెంట గ్రామాలలో జగనన్న కాలనీలపై విజిలెన్స్ అధికారులు శనివారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారి ఏజీ సిద్దయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలకు ఇంటి స్థలాలు పంపిణీ జరిగిందన్నారు. ప్రభుత్వం స్థలం లేని గ్రామాలలో ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసి ఇచ్చిందన్నారు కాగా ప్రభుత్వం రైతులకు ఆ డబ్బు మంజూరు చేసిందని ఆ డబ్బులు అధికారులు రాజకీయ నాయకులు కమిషన్లు తీసుకున్నారా అనే విషయాలను భూ యజమానుల నుండి తెలుసుకొని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు.ఆయన వెంట ఆయా గ్రామాల వీఆర్వోలు భూ యజమానులు ఉన్నారు.

## జిల్లాలో 95.49శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పూర్తి

(మొదటిపేజి తరువాయి..)

సాయంత్రం 6గంటల సమయానికి 95.49శాతం పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం సమీపంలో మంచానికే పరిమితమైన బాలుడు హేమంత్, మరొక పెన్షన్ లబ్ధిదారులైన గాజుల లక్ష్మీదేవికి పెన్షన్ మొత్తాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే అన్ని మండలాల్లో సాయంత్రం 6గంటల సమయానికి 2,06,836 మందికి రూ.87.49కోట్ల పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేసి 95.49శాతం పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## 1.5లక్షల విలువ చేసే సామాగ్రి విరాళం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటిలో భాగంగా రామ్‌కో సిమెంట్ పరిశ్రమ కల్వటాల గ్రామ పంచాయితీకి రామ్‌కో పరిశ్రమ హెడ్ రెడ్డి నాగరాజు 1.5లక్షలతో కంప్యూటర్, వాటర్ ఫిల్టర్, 50 కుర్చీలు, 2 టేబుల్స్, సి.ఎస్.ఆర్ నిధులతో సమకూర్చారు. ఈ సామాగ్రిని సచివాలయానికి అందజేస్తున్నామని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి నాగరాజు, రామరాజు, రవి కుమార్, ఎంపిడిఒ ప్రసాద్ రెడ్డి, ఈ.ఒ.ఆర్డీ శివ, సర్పంచ్ సుమలత, టీడీపీ నాయకులు కృష్ణ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని విశ్వబ్రాహ్మణ సాధికార సమితి నియోజకవర్గ కన్వీనర్ రామాచారి అన్నారు. శనివారం శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రామాచారి విశ్వకర్మ మాట్లాడుతూ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని.. అదేవిధంగా దేవాలయాల పాలకమండలిలో బ్రాహ్మణులకు మరియు నాయి బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం కల్పించినట్లుగా విశ్వబ్రాహ్మణులకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. దేవాలయాల నిర్మాణంతో పాటు శిలా శిల్పము ప్రాణ



ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య భూమిక పోషిస్తున్న విశ్వబ్రాహ్మణులకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం చాలా విచారకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షలు జనాభా ఉన్న విశ్వబ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో అత్యంత క్రియాశీలకంగా పని చేస్తూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్నారని అయితే విశ్వబ్రాహ్మణులకు ఎటువంటి గుర్తింపు కానీ పార్టీలో పదవులు కానీ ఇవ్వకపోవడం విశ్వబ్రాహ్మణులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. మీరు మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించి విశ్వబ్రాహ్మణులకు పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

## అవ్వా..ఇదిగో చంద్రబాబు పెన్షన్ ఇచ్చిండు

(మొదటిపేజి తరువాయి..)

చెబుతూ శనివారం రాష్ట్ర న్యాయశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఒక పండు ముదుసలికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను అందజేశారు. పట్టణంలోని 29వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి మంజుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో షాదిక్‌నగర్‌లో విస్తృతంగా పర్యటిస్తూ లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజల తరపున మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్ల పెంపుతో పాటు మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా గత వైసీపీ ముఖ్యమంత్రి జగన్ తీసుకుని వచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర అధ్వాన్నంగా ఉన్న రోడ్లను కూటమి ప్రభుత్వం బాగు చేయించే కార్యక్రమాన్ని కూడా చేపట్టిందన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి పంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను దశల వారిగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. గత ఐదేళ్ళ జగన్‌రెడ్డి పాలన మొత్తం అవినీతిమయం అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు, రంగాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ఈకార్యక్రమంలో కమిషనర్ నిరంజన్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీదేవి, వాకా శివశంకర్, వెంకటేశ్వర్లు, జేపీ, బ్యాంక్ తిమ్మయ్య, చాబోలు ఇలియాజ్, రవికుమార్, నాగరత్నమ్మ, జయకృష్ణ, మంజుల సుధాకర్, నరేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పండుగలో పాల్గొన్న మంత్రి బి.సి

(మొదటిపేజి తరువాయి..)

బనగానపల్లెమేజర్,న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్.టి.ఆర్ భరోసా ఫించన్‌ల పంపిణీ కార్యక్రమం ప్రతి నెల 1వ తేదీన జరుగుతుంది. ఈ నెల 1వ తేదీన ఆదివారం కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఒక్కరోజు ముందుగానే శనివారంనాడు ఫించన్‌లను పంపిణీ చేశారు. బనగానపల్లె పట్టణంలో ఖాజివాడలో ఫించన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఉదయాన్నే అవ్వాతాతల దగ్గరికి వెళ్లి వారి యోగ క్షేమాలను తెలసుకొని ఫించన్‌లను అందించారు. వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని పరామర్శించి వారికి ఫించన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వృద్ధులు, వికలాంగులకు ఫించన్ పెంచడంతోపాటు వారికి ఒకరోజు ముందుగానే ఫించన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇవి కాక సూపర్‌సిక్స్ పథకాలన్నీంటిని అందజేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ సర్పంచ్ బురానుద్దీన్, అల్తాఫ్ హుసేన్, అత్తార్, అను, ఎంపిడిఒ వెంకటరమణ, ఈ.ఒ.ఆర్డీ సుధీర్ కుమార్ రెడ్డి, పంచాయితీ సెక్రెటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూమోనియా బాధితురాలికి ఆర్థికసాయం

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మానవ ధర్మం అని స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు స్ఫూర్తి మధు అన్నారు. పట్టణంలోని పాతబుగ్గ శివాలయం నందు పూజారి అనీల్‌శర్మ భార్య నందిని న్యూమోనియా వ్యాధిని ఆసుపత్రులలో చూపించుకోవడానికి ఆర్థికభారంతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న స్ఫూర్తి సేవా సమితి సభ్యులు దాతల సహకారంతో రూ.30వేలు ఆర్థికసాయాన్ని శనివారం పూజారి అనీల్‌శర్మ తల్లిదండ్రులకు అందించారు. నందినీ ఆరోగ్య పరిస్థితి గురించి సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన వెంటనే సాయం అందించి, మానవత్వాన్ని చాటుకున్న దాతల దేవుళ్ళకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆర్ట్ రమణ, స్ఫూర్తి సభ్యులు భాస్కర్, రాము, చంద్ర, దిలీప్, శివయ్య, పూల లలితమ్మ పాల్గొన్నారు.



అనీల్‌శర్మ తండ్రికి ఆర్థికసాయం అందిస్తున్న స్ఫూర్తి సభ్యులు

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**పాములపాడు మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ నాగలక్ష్మి అన్నారు ఎయిడ్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ జెడ్పిహెచ్ హై స్కూల్ విద్యార్థులతో బస్ స్టాప్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడొద్దు ఈ వ్యాధి ప్రాణాంతకమైన కాబట్టి ప్రజలు ఈ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుందని తెలిపారు కేవలం లైంగిక సంబంధం వల్లే కాకుండా వివిధ రకాలుగా సోకే ప్రమాదం ఉందని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మెరీబా సమస్త సభ్యులు హెచ్ఎం గోపాల్, గ్రంథాలయాధికారి కృష్ణారెడ్డి,వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.



# పదవి విరమణ పొందిన ఎంఈఓకు ఘన సన్మానం



**గడివేముల, మేజర్ న్యూస్:** మండల విద్యాధికారిని విమల వసుంధర దేవి పదవి విరమణ సందర్భంగా గడివేముల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఇఓ మహబూబ్ బేగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విమల వసుంధర దేవి 42 సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానంలో మొట్టమొదటిగా నంద్యాల జిల్లా పులిమద్ది గ్రామంలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా విధులను చేపట్టారు. తర్వాత గడివేముల మండలంలో పెసర వాయి గ్రామంలో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది, గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్‌గా పనిచేసి. గడివేముల లో మండల విద్యాధికారిగా పదోన్నతి పొందారున్నారు. 42 సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానంలో ఉపాధ్యాయుల మన్నలను పొందాలని గుర్తు చేశారు. మండలంలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ఎంఈఓ విమల వసుంధర దేవి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ అనేది చివరి అంకం అని, విద్యార్థులకు విద్యార్థులను నేర్పేది ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. ఈ సందర్భంగా వచ్చిన మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, 1978 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆమేకు పుష్ప గుచ్చాలు అందజేసి, దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్టరీ ఇమ్మానియేల్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నంద్యాల మాత శిశు వైద్యశాలకు లక్ష్య పురస్కారం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** గర్భిణులకు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య చికిత్స అందించడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో నంద్యాల మాత శిశు వైద్యశాల కేంద్ర ప్రభుత్వం లక్ష్య పురస్కారానికి ఎంపిక చేసింది. గత నెల 19వ తేది జాతీయ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మాతా, శిశు విభాగాల్లో నాణ్యతా ప్రమాణాలు మెరుగైన సేవలను పరిశీలించారు. అనంతరం లక్ష్యపురస్కారంనకు అర్హత సాధించింది.

**ప్రతి ఏడాది రూ. 6 లక్షలు :** నంద్యాల మాత శిశు వైద్య శాల ను కేంద్ర ప్రభుత్వం లక్ష్య పురస్కారానికి ఎంపిక చేయడంతో మూడు సంవత్సరాల పాటు ప్రతి ఏడాది రూ. 6 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తుంది. ఈ నిధులతో లేబర్ రూం, ఆపరేషన్ థియేటర్‌ను మెరుగైన సౌకర్యాలు కలిపించే అవకాశం ఉంది. ప్రసవం కోసం వచ్చే గర్భిణులకు వైద్య పరీక్షలు చేయడంతో పాటు నవజాత శిశువులకు నాణ్యతా ప్రమాణాలతో వైద్య చికిత్సలు చేస్తారు.



డాక్టర్ జిలానీ

**చాలా సంతోషంగా ఉందిలి : డాక్టర్ జిలానీ, మెడికల్ సూపరింటెండెంట్ ,నంద్యాల సర్వజన ఆసుపత్రి :** జాతీయ స్థాయిలో నంద్యాల మాతశిశు వైద్యశాలకు లక్ష్య పురస్కారం రావడం సంతోషంగా ఉంది. వైద్య బృందం, సిబ్బంది సమష్టి కృషితో పని చేయడంతో లక్ష్య పురస్కారానికి ఎంపికయ్యాం. ప్రభుత్వం ఆసుపత్రిలో సౌకర్యాలు కలిపించడంతో గర్భిణులకు, నవజాత శిశువులకు నాణ్యతా ప్రమాణాలతో వైద్య సేవలు అందిస్తున్నాం. లక్ష్య పురస్కారంనకు నంద్యాల మాత శిశు వైద్య శాల ఎంపిక కావడంతో జాతీయ వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది రూ. 6 లక్షల నిధులు మంజూరు చేస్తుంది. నిధులు మంజూరు కాగానే మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాం.

# సైబర్ నేరాలను అరికట్టాలి: డీఎస్పీ మహబూబ్‌బాష

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** సైబర్‌నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ మహబూబ్‌బాష అన్నారు. శనివారం నగరంలోని క్లస్టర్ యూనివర్సిటీ, కేవీఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలల్లో నేరాలపై అవగాహ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునికుంగా వచ్చిన టెక్నాలజీని సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మన తెలియనితనం, అత్యాశ సైబర్ నేరస్తుల ఎత్తుగలతో మనం నష్టపోతున్నామన్నారు. మహిళా విద్యార్థులు తమ చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకోవాలని క్రైమ్ బ్రాంచ్ సీఐ విజయలక్ష్మి అన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వివిఎస్.కుమార్, విజయలక్ష్మి, స్రవంతి, వెంకటరెడ్డి, పార్వతిదేవి, మణికంఠ పాల్గొన్నారు.



అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

# దేవాదాయ, వక్ఫ్ భూములు ఆక్రమణలకు గురికాకుండా రక్షించాలి

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** దేవాదాయ, వక్ఫ్ భూములు ఆక్రమణకు గురికాకుండా రక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వక్ఫ్‌ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేసి తొలి సమావేశాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. మండల స్థాయిలో టాస్క్‌ఫోర్సు టీమ్‌లు ఏర్పాటు చేసి, అన్ని వక్ఫ్, దేవాదాయ భూములను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 15రోజులకోసారి జిల్లా కమిటీ సమావేశమై ఆక్రమణలపై తీసుకున్న చర్యలపై సమీక్షిస్తామని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వక్ఫ్, దేవాదాయ భూములపై దృష్టి సారించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చిందని కలెక్టర్ తెలిపారు. వక్ఫ్, దేవాదాయ భూముల ఆక్రమణలకు సంబంధించి పోలీసు శాఖ వెంటనే స్పందించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. భూముల సర్వే కోసం ఒక యాప్‌ను రూపొందించాలని కలెక్టర్ డీఆర్‌వోను ఆదేశించారు. జేసీ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్‌వో వెంకటనారాయణ మ్మ, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్ పాల్గొన్నారు.

### సివిల్ రైట్స్ పై ప్రజలకు అవగాహన కల్పించిన కోసిగి సి.ఐ

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో స్థానిక గ్రామ సచివాలయం నెం-2లోకార్యాలయంలో శనివార ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సివిల్ రైట్స్ పై స్థానిక కాలనీ వాసులకు అవగాహన సదస్సు ఎర్పాటు చేశారు. ఈసందర్భంగా కోస్గి సిఐ మంజూ నాథ్ మాట్లాడుతూ పౌరులకు ఉన్నటువంటి ప్రాథమిక హక్కులను గురించి ప్రజలకు చక్కగా వివరించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ నిరంజన్ రెడ్డి. ఏఎస్ఐ శివరాములు. రెవెన్యూ సిబ్బంది శ్రీనివాసులు విఆర్వోలు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సబ్ జైలును తనిఖీ చేసిన న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శి



మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పట్టణంలోని సబ్ జైలును శనివారం కర్నూలు జిల్లా న్యాయ సేవాధి కార సంస్థల కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జైలులోని ముద్దాయిలతో సౌకర్యాలు, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదిని నియమించుకోలేని స్తోమత లేని వారికి న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. జైలులోవైద్య సదుపాయాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. జైలులో లీగల్ ఎయిడ్ క్లినిక్ సెంటర్ గురించి తెలియజేశారు. రాష్ట్ర ఆన్లైన్ ఉచిత న్యాయ సహాయం కొరకు 15100 కు సంప్రదించవచ్చు అన్నారు. అనంతరం భోజనశాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో జైలు సూపరింటెంట్ శల్వంత్, ప్యానెల్ న్యాయవాది షాహినా బేగం మరియు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# మలుపుల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నుంచి కోడుమూడు వరకు ఉన్న మలుపులను గుర్తించి అటు దగ్గరగా ఉన్న ముళ్ల పొదలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నట్లు గోనెగండ్ల సీఐ గంగాధర్, ఆదోని మోటర్ వెయికిల్ ఇన్స్పెక్టర్ శిరీష దీప్తి, కోడుమూరు ఆర్అండ్బి డీఈ రవిచంద్ర అన్నారు. శనివారం గోనెగండ్ల మండలంలోని పలు గ్రామాల దగ్గర ఉన్న మలుపులను వారు గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగ నూరు, కోడుమూరు, పత్తికొండ హైవే రోడ్డు పక్కన ఉన్న ప్రమాదకర ప్రదేశాలను మలుపులను గుర్తించి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయనున్నామన్నారు. మలుపుల దగ్గర మలుపులు, ముళ్ల పొదలు రోడ్డుకు అడ్డంగా ఉన్న చోట అతి వేగంగా వెళ్ల కూడదని వారు అన్నారు. ఈ విషయం ను గుర్తించి వాహనాలను నడపాలి వారు కోరారు.



మలుపులను పరిశీలిస్తున్న సీఐ, ఎంవీఐ, ఆర్అండ్ బీ డీఈ

## సామజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమములో పాల్గొన్న ఎంపిడిఓ

**-ఒక్కరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ**

**-మండల వ్యాప్తంగా ఉదయం 6గంటలకే ప్రారంభమైన పెన్షన్ పంపిణీ కార్యక్రమం**

**మండలంలో మొదటి రోజు95శాతం పెన్షన్ పంపిణీ**



గొల్లలదొడ్డి లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ. రాణెమ్మ

**సి.బెలగల్ ,మేజర్ న్యూస్ :** ఒక్కటోతారీకు ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగానే వృదాప్య,వితంతు,వికలాంగుల పెన్షన్ పంపిణీ కార్యక్రమము చెప్పటాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో శనివారం సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిడిఓ.రాణెమ్మ ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామితో కలసి మండల పరిధిలోని గొల్లలదొడ్డి గ్రామములో పంపించేశారు. మండల వ్యాప్తంగా 7144 పెన్షన్ లబ్ధిదారులుండగా మొదటి రోజు సాయత్రం5-గంటల వరకు 6824 మందిసామజిక పెన్షడ్లు పంపిణీ పూర్తి చేసి 95.52శాతం కాగా మిగిలిన 320 మంది పెన్షన్ దారులకు సోమవారం పెన్షన్ పంపిణీ చేస్తారని ఎంపిడిఓ.రాణెమ్మ తెలిపారు.

## దొర్నిపాడు మండల వ్యవసాయ అధికారిగా ప్రమీళా

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌ః**



మండల కేంద్రమైన దొర్నిపాడు మండల వ్యవసాయ అధికారినిగా ప్రమీళ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు ఈ పంట నమోదు చేసిన రైతులందరితో తప్పనిసరిగా పంటల భీమా చేయించాలని ఆమె తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకు అందుబాటులో ఉండి వ్యవసాయ రంగ సంబంధమైన సూచనలు, సలహాలు రైతులకు అందించాలని ఆమె తెలిపారు.

### భయంతో కాదు బాధ్యతగా మెలగాలి: కేఎంపీ ప్రిన్సిపాల్ చిట్టినరసమ్మ




మాట్లాడుతున్న చిట్టినరసమ్మ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ వ్యాధి విషయంలో ప్రజలు భయంతో కాదని వ్యాధిపై అవగాహన పెంచుకొని బాధ్యతగా మెలగాలని కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కె.చిట్టినరసమ్మ అన్నారు. శనివారం కేఎంసీలోని సిఎల్‌జిలో పీజీలకు, సిబ్బందికి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్‌పై నిరంతరం పరిశోధన ఫలితంగా మెరుగైన ఫలితాలు ఇచ్చే మందులు అందుబాటులోకి వచ్చాయన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ మాట్లాడతూ ప్రతి వ్యక్తి తన ఆరోగ్యం తన హక్కుగా భావించాలన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హెచ్ఐవీని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి చికిత్స అందిస్తే వారి జీవితకాలం మరింత పొడిగించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రభు, కుసుమాభాయి, మల్లికార్జున, కుముదులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం | 01 డిసెంబర్ 2024

# క్యానర్స్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యం

- స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా బాధితులకు సేవలు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యమని, జిల్లాలో ఏర్పాటు చేసిన స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాష పేర్కొన్నరు. శనివారం కర్నూలు వైద్యశాలలో నిర్వహించిన స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ తొలి సదస్సులో ప్రివెంటివ్ ఆంకాలజీ, ప్యాలియేటివ్ కేర్ అంశంపై జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ కర్నూలు జిల్లాలో ఏర్పాటు కావడం చాలా గర్వకారణమన్నారు. రాష్ట్ర క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ తొలి వార్షి క్యాన్సర్ నివారణ, చికిత్స విధానాలు, నూతన ఆవిష్కరణలను తెలియజేసే గొప్ప వేదికగా నిలిచిందన్నారు. క్యాన్సర్‌పై రీసెర్చ్, నివారణ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయడానికి ఈ



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి నివారణ చేసే విధంగా చర్యలు చేపడుతునానమన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీకృష్ణప్రకాష్ మాట్లాడుతూ ఈ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందుతున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి మెరుగైన వైద్యసేవలందించేలా కృషి చేస్తామన్నారు. ట్రిపుల్ ఐజీ రిజిస్ట్రార్ గురుమూర్తి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మరి ద్వారా తన తల్లిదండ్రులు మృతిచెందారని తన సోదరుడు కూడా అమెరికాలో క్యాన్సర్ వ్యాధిపై రీసెర్చ్ చేస్తున్నారన్నారు. 70శాతం మేరకు క్యాన్సర్ వ్యాధులను సరైన సమయంలో గుర్తిస్తే వాటిని నివారణ చేసే అవకాశం ఉంటుందన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా కర్నూలు జిల్లాలో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ అన్ని హంగులతో, పూర్తి వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కృతిమ మేధస్సు ఏఐ టూల్స్ ద్వారా క్యాన్సర్‌ను పూర్తి స్థాయిలో గుర్తించి వాటి నివారణకు సహకరించాలని ట్రిపుల్ ఐటీ రిజిస్ట్రార్‌ను కోరారు. కెనడా నుంచి వచ్చిన టూ వరల్డ్ క్యాన్సర్ కో-ఆర్డినేటర్ డైరెక్టర్ డాక్టర్ సైమన సట్‌క్లిఫ్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తించి నివారించుకోవడం ఉత్తమమన్నారు. ఈ కార్యక్రమంలో కెనడా దేశ టూ వరల్డ్ క్యాన్సర్ కొలాబరేషన్ ప్రతినిధులు డాక్టర్ గిల్లియన్‌ఫైల్స్, మేరియాన్‌మోర్గాన్డా, గాయత్రి పలాట్, వైద్యసిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉత్సాహంగా.. ఉల్లాసంగా

# వ్యవసాయ శాఖ కార్తీక వనభోజనాలు

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర శివారులోని విజయవనంలో శనివారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజన మహోత్సవాలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర జనరల్ సెక్రటరీ డి.ప్రవీణ్ హాజరై మాట్లాడారు. పని ఒత్తిడితో ఉన్న అధికారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ విధంగా వన భోజనం జరుపుకోవడం


ఉసిరిచెట్టుకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


టగ్ ఆఫ్ వార్ ఆడుతునున అధికారులు

సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మనసుకు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ జేడీఏ విజయగౌరి మాట్లాడుతూ వనభోజన కార్యక్రమాలు రాయలసీమలో ప్రత్యేకమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా అధికారుల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అనంతరం అధికారులకు షాట్‌పుట్, షటిల్, ఫుట్‌బాల్, కబడ్డీ వంటి పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకుముందు ఉసిరిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెలోడి మ్యాజిక్ ఆర్కెస్ట్రా శంకర్, ప్రశాంతి, ప్రియాంక పాడిన పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# కుటుంబాలతో సంతోషంగా గడపాలి

### జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పదవి విరమణ పొందిన పోలీసు అధికారులు కుటుంబాలతో సంతోషంగా గడపాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. కర్నూలు హెడ్ క్వార్టర్స్ ఎస్ఐ ఆర్.శ్రీనివాసులు, ఆర్మ్డ రిజర్వుడు ఆర్ఎస్ఐ ఎస్.సమీర్‌బాష పదవి విరమణ పొందారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవి విరమణ తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా తను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ క్రిష్ణమోహన్, సీఐలు ప్రసాద్, శివశంకర్, ఆర్ఐలు సోమశేఖర్‌నాయక్, నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

### ధర్మవరం మన్నె సుబ్బారెడ్డిని సన్మానించిన

# మంత్రులు, ఎమ్మెల్యేలు


ధర్మవరం మన్నె సుబ్బారెడ్డిని సన్మానించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీబుగ్గ రామేశ్వరస్వామి దేవస్థానం నందు శనివారం తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యుడు మల్లెల రాజశేఖర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్తీకవనభోజన మహోత్సవంలో ఆంధ్రప్రదేవ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డితోపాటు నంద్యాల జిల్లాలోని నామినేటెడ్ పదవులు వచ్చిన వారికి మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులు శాలువా, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు బిసి.జనార్ధన్‌రెడ్డి, ఎన్ఎండి.ఫరూక్, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, నేతలు మాండ్రా శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలతోపాటు నంద్యాల జిల్లాలోని టిడిపి నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు హజరైయ్యారు.

### నేర నియంత్రణ, శాంతిభద్రత పరిరక్షణే లక్ష్యంగా

# విజిబుల్ పోలీసింగ్ : ఎస్పీ



ద్విచక్ర వాహనదారుడి వివరాలను సేకరిస్తున్న పోలీస్ అధికారి

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :**నేరాల నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. గత 24గంటల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు తమతమ పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించి జరిమానాలు వసూలు చేశారు. వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు ఎవరు అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లకుండా ఉండాలని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ నిబందనలు ఉల్లంఘించిన వారిపై వాహన చట్టాన్ని ఉపయోగించి 543మందిని గుర్తించి రూ.2.52లక్షలు జరిమానా విధించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపే 21మందిని అదుపులోకి తీసుకుని వారి వాహనాలను సీజ్ చేశారు. బహిరంగ ధూమపానం చేసేవారిపై 51కేసులు నమోదు చేశారు. ఆత్మకూరు సబ్ డివిజన్‌లోని నందికొట్కూరు టౌన్ స్టేషన్ పరిధిలో మట్కా ఆడుతున్న వారిని అరెస్టు చేసి వారి నుంచి రూ.3250 స్వాధీనం చేసుకున్నారు. డోన్‌లో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను సీజ్ చేసి 11 బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు.

### రూ.44 లక్షల వ్యయంతో

# పోస్టాఫీసు భవన నిర్మాణానికి భూమిపూజ

- ఎంపి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే కోట్ల
- దేశంలో కమ్యునికేషన్ వ్యవస్థ ఎంతో ముఖ్యమైనది
- ప్రజలకు మరింత మెరుగ్గా తపాలా సేవలు
- గ్రామీణ ప్రాంతాల్లో 90శాతం అందుబాటులో తపాలా కార్యకలాపాలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** దేశంలో కమ్యునికేషన్ వ్యవస్థ రోజురోజుకు బలపడుతుందని, ప్రస్తుతం ప్రతి రంగంలో కమ్యునికేషన్‌ను ఉపయోగించి ప్రతి లావాదేవీలను ప్రజలు వినియోగించుకుంటున్నారని, ప్రపంచంలోనే భారతదేశం కమ్యునికేషన్ వ్యవస్థలో దూసుకుపోతుందని నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిలు అన్నారు. శనివారం ప్యాపిలి పట్టణంలో రూ.44,49,964లతో నూతనంగా నిర్మించనున్న పోస్టాఫీసు భవనానికి భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హజరైయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని అమ్మవారిశాల నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తపాలా సేవలను ప్రజలు వినియోగించుకునే విధంగా మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా తపాలా సేవలు 90శాతం గ్రామీణ ప్రాంత ప్రజలు వారి


భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే, పోస్టల్ అధికారులు

లావాదేవిలను చేసుకుంటున్నారన్నారు. అలాగే పోస్టాఫీసు నందు పాస్‌పోర్టు, ఆధార్ కేంద్రాలలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు ప్యాపిలి గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణం నందు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపి బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిలు పాల్గొని పింఛన్‌దారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ జనార్ధన్‌రెడ్డి, పోస్ట్ మాస్టర్ జనరల్ ఉపేంద్ర, డోన్ సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ప్యాపిలి సబ్ పోస్టుమాస్టర్ మోహన్‌నాయక్ సిబ్బంది వి.నజీర్, డి.మధు, పవన్, కోటేశ్వరరావు, టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ప్యాపిలి గ్రామ పంచాయితీ సర్పంచ్ లక్ష్మిదేవి, నాయకులు రాజా నారాయణమూర్తి, తొప్పెల శ్రీనివాసులు, ఖాజాపీరా, గడ్డం అంకిరెడ్డి, బత్తుల రమేష్‌రెడ్డి, లక్ష్మినారాయణయాదవ్, గొల్ల రామ్మోహన్‌యాదవ్, మెట్టుపల్లి సుదర్శన్, గండికోట పెద్ద రామాంజినేయులు, కొంగనపల్లి మధు, సుధాకర్‌గుప్తా, చిన్నపూదిళ్ళ రమేష్‌గౌడ్, బీజేపి మహిళా నాయకురాలు శిల్పా జ్యోతిరెడ్డి, కెసి.మద్దిలేటి, ఎస్‌కె.వలి, కడితం ప్రతాప్‌రెడ్డి, రాంమోహన్, బర్మా శ్రీధర్, పుల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.


పోస్టల్ స్టాంపులను ఆవిష్కరిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే, పోస్టల్ అధికారులు